డీఎంహెచ్‌వో బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుబ్బారావు

ఖమ్మం సిటీ, ఆగస్టు 19 : ఖమ్మంజిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వరికూటి సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన జిల్లా క్షయ నివారణ అధికారిగా పనిచేస్తున్న సంగతి విదితమే. మొన్నటివరకు డీఎంహెచ్‌వోగా పని చేసిన డాక్టర్ బీ మాలతిని పలు అవినీతి, విధుల్లో అలసత్వం వంటి కారణాలతో ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేక్రమంలో కృషి, పట్టుదలకు మారుపేరుగా, సమర్ధవంతమైన అధికారిగా పేరున్న డాక్టర్ వరికూటికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఐడీవోసీలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు వైద్య ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల బదిలీలు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 19 : జిల్లా వ్యవసాయశాఖలో ఆయా డివిజన్‌లల్లో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు(ఏడీఏ)ల బదిలీలు సోమవారం జరిగాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటీ రెండ్రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఖమ్మం డీఏఓ కార్యాలయంలో ఏడీఏ టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బీ సరిత కూసుమంచి డివిజన్ ఏడీఏగా, మరో ఏడీఏ టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి డివిజన్ ఏడీఏగా బదిలీ అయ్యారు. కూసుమంచి డివిజన్ ఏడీఏ విజయచంద్ర మధిర డివిజన్ ఏడీఏగా బదిలీ కాగా మధిర ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు ఖమ్మం డివిజన్ ఏడీఏగా బదిలీ అయ్యారు. సత్తుపల్లి డివిజన్ ఏడీఏ నర్సింహారావు కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ఖమ్మం డివిజన్ ఏడీఏగా విధులు నిర్వహిస్తున్న అజ్మీరా శ్రీనివాస్ మహబూబాబాద్ డివిజన్ ఏడీఏగా స్థానచలనం కలిగింది. వైరా డివిజన్ ఏడీఏగా ప్రస్తుతం ఇన్‌చార్జి ఏడీఏగా ఉన్న కరుణశ్రీ అదే డివిజన్ ఏడీగా అవకాశం కల్పించారు. ఖమ్మం డీఏఓ కార్యాలయానికి ఇద్దరు ఏడీఏఓ టెక్నికల్ అధికారిగా కొత్తగూడెం జిల్లాకు చెందిన వాసవిరాణి ఖమ్మానికి బదిలీ అయ్యారు. భూసార పరీక్షా కేంద్రం ఖమ్మం ఏడీఏగా ఉన్న స్వరూపరాణి అదేస్థానంలో కొనసాగనున్నారు. వీరితోపాటు మరో ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లకు సైతం స్థానచలనం కలిగింది. ఖమ్మం డీఏఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జీ బాలకృష్ణ వైరా ఏడీఏ ఆఫీస్‌కు, వైరా ఏడీఏ సీనియర్ అసిస్టెంట్ జీ లక్ష్మి, ఖమ్మం ఏడీఏ కార్యాలయానికి, ఎస్‌టీఎల్ సీనియర్ అసిస్టెంట్ శివకుమార్ మహబూబాద్‌కు, కొత్తగూడెం సీనియర్ అసిస్టెంట్ అశోక్‌బాబు ఖమ్మం ఎస్‌టీఎల్‌కు, ఖమ్మం డీఏవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శాంత, కూసుమంచి డివిజన్‌కు, కూసుమంచి డివిజన్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ హబీబ్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. ఒకటీ రెండ్రోజుల్లో ఈ బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు అధికారికంగా వచ్చే అవకాశం ఉంది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కత్తుల శ్రీను**, S/o : **వెంకయ్య**, **వయస్సు** : 48 సం॥లు, **వృత్తి** : పేయింటింగ్ మేస్త్రీ, **నివాసం** : ఇ.నెం. 11-11-299/N/53, రమణగుట్ట, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెడ్డుల రిజిస్ట్రారు, ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో బురహాన్‌పురం, రమణగుట్ట నందు ఇ.నెం. 11-10-809/70/28/2 గల A.C. Sheet Roof గృహము మరియు టాయిలెట్స్, A.C. Sheet Roof ఇంటి నిర్మాణ వైశాల్యం. 452.66 చ॥అ॥, A.C. Sheet Roof టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం. 37-52 చ॥అ॥ మరియు ఇందుకు తత్సంబంధిత ఖాళీ స్థలం యుక్తముగా మొత్తం విస్తీర్ణం. 70-80 చ॥గ॥ / 59-26 చ॥మీ॥, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, విద్యుత్ సర్వీస్ నెం. 02111-41904. మున్సిపల్ కార్పోరేషన్ పంపు నెం. 24789 మరియు అందుగల సమస్త ఫిక్చర్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 9528/2019** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **పడమర** : బట్టి మంగ గారి గృహము. ఇ.నెం. 11-10-809/70/28/10, **ఉత్తరం** : పంగోరి పాపయ్య గారి గృహము. ఇ.నెం. 11-10-809/80/28/3, **దక్షిణం** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ చంద్రావతి**, W/o : **లక్ష్మణ్**, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 9-109, ధర్మతండ గ్రామము, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెడ్డుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, కూసుమంచి మండల పరిధిలోని, కూసుమంచి రెవిన్యూ గ్రామములోని, ధర్మతండ గ్రామ పంచాయితి పరిధిలోని, ధర్మతండ గ్రామ కంఠం నందు గల అసెస్మెంట్ నెం. 1337, ఇ.నెం. 4-153/1, విస్తీర్ణం. 167.36 చ॥గ॥ లేక తత్సమానం. 139-93 చ॥మీ॥, విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం. 501-73 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా **డాక్యుమెంట్ నెం. 2978/2024** గల ఈ దాన సెటిల్‌మెంట్ స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : ఇతరుల ఖాళీ స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : జి.మున్నూ నాయక్ గారి ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సోమవరపు వాసిలి**, W/o : **కోదండ రామారావు**, **వయస్సు** : 46 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 2-3-297, మోహన్‌రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలో, వెలుగుమట్ల సర్వే నెం. 184/అ/1/2, 184/అ/2, 185/అ & 185/అ మింజుమలె ప్లాటు నెం. 49, ఖాళీ స్థలము, విస్తీర్ణం. 166-66 చ॥గ॥లు = 139-34 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 3810/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : 30'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 67 కొంత వరకు & ప్లాటు నెం. 68 కొంత వరకు, **ఉత్తరం** : ప్లాటు నెం. 50, **దక్షిణం** : ప్లాటు నెం. 48.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జిల్లా సత్యనారాయణ**, S/o : **శ్రీనివాసరావు**, **వయస్సు** : 39 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 5-84/1, పెద్దతండ గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల గ్రామ పంచాయితి పరిధిలో, వేపకుంట్ల రెవిన్యూ గ్రామ సర్వే నెం. 292/అ/1/2, 293/2, 293/1/2, 293/1/1/1, 293/1/1 & 293 మిం.లే. ప్లాటు నెం. 29, విస్తీర్ణము చ॥గ॥లు 90-00 = 75-24 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 2195/2024** గల నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు** : ఇతరుల ప్లాటు, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ఇతరుల భూమి, **దక్షిణం** : ప్లాటు నెం. 28.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సోమవరపు వాసిలి**, W/o : **కోదండ రామారావు**, **వయస్సు** : 46 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 2-3-297, మోహన్‌రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలో, వెలుగుమట్ల సర్వే నెం. 184/అ/1/2, 184/అ/2, 185/అ & 185/అ మింజుమలె ప్లాటు నెం. 49, ఖాళీ స్థలము, విస్తీర్ణం. 166-66 చ॥గ॥లు = 139-34 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 3810/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : 30'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 67 కొంత వరకు & ప్లాటు నెం. 68 కొంత వరకు, **ఉత్తరం** : ప్లాటు నెం. 50, **దక్షిణం** : ప్లాటు నెం. 48.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). BAJAJ RE CNG 4S Fi BS VI, MODEL : 2023, TS04UE 4630, 2). BAJAJ RE CNG 4S Fi BS VI, MODEL : 2023, TS 04UE 5039, 3). BAJAJ MAXIMA CARGO BS VI, MODEL: 2022, TS26TA 3622, 4). BAJAJ MAXIMA CARGO BS VI, MODEL: 2022, TS26 TA 3623
Cell:9959401146
Polas Juice Point Lane, ZP Centre, Beside's Sidhardh Hospitals, Khammam.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇంటింటా రాఖీ సందడి

ఖమ్మం జిల్లావ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇంటింటా సందడిగా మారింది. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టడంతో ఇంటిల్లిపాది రోజంతా సంబురంగా గడిపారు. తమ తోబుట్టువులకు ఎలాంటి కీడు, ముప్పు రాకూడదని, వారు చేసే అన్ని పనులు సఫలమవ్వాలని ఆకాంక్షించారు. స్వీట్లు తినిపించుకున్నారు. ప్రేమతో తమకు రాఖీ కట్టినందుకు అన్నా తమ్ముళ్లు తమ అక్కాచెల్లెళ్లకు కానుకలు సమర్పించి ఆనందాన్ని పంచుకున్నారు. భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబంధాల పండుగగా రాఖీ జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

ఖమ్మం ఎడ్యుకేషన్ : సర్వజ్ఞ పాఠశాలలో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : రెజోనెన్స్ శ్రీనగర్‌లో..

ముదిగొండ : యడవల్లి హైస్కూల్‌లో రాఖీ ఆకారంలో విద్యార్థులు

తిరుమలాయపాలెం : పిండిప్రోలులో..

కూసుమంచి కేజీబీవీలో..

చింతకాని : లచ్చగూడెంలో..

సత్తుపల్లి టౌన్: సీఎం రేవంత్‌కు రాఖీ కడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

పెనుబల్లి: రాఖీ కడుతున్న దృశ్యం

ఖమ్మం: కుక్కకి రాఖీ కడుతున్న యువతి

కారేపల్లి: రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

వేంసూరు: అన్నకు రాఖీలు కడుతున్న చెల్లెల్లు

సత్తుపల్లి: అంగన్‌వాడీ కేంద్రంలో..

ప్రాణాలు తీసిన విద్యుత్ షాక్

దంపతులు ఒకరి తర్వాత ఒకరు మృతి

పండుగపూట విషాద ఛాయలు

బానోత్ శ్రీను, షమీన (ఫైల్)

కారేపల్లి, ఆగస్టు 19: కులాలు వేరైనా ఒకరినొకరు ప్రేమించుకున్నారు. వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వారి దాంపత్య జీవితంలో ఓ కూతురు జన్మించింది. కూలీ పనులు చేసుకుంటూ సాఫీగా సంసార జీవితం సాగిస్తున్న ఆ దంపతులను విద్యుత్ షాక్ పగబట్టినట్లు కాటేసింది. నిమిషాల వ్యవధిలో కనిపించని తీరాలకు తీసుకెళ్లింది. ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం బస్వాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. బస్వాపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను(42), షమీన(40)లు దాదాపు 20 ఏళ్ల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్నారు. అన్యోన్యంగా సాగిపోతున్న వారి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె ప్రియాంక జన్మించింది. భార్యాభర్తలిద్దరూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే ఉదయం బట్టలు ఉతికిన షమీన ఇంటి ముందున్న ఇనుప తీగ(దండెం)పై ఆరేస్తుండగా.. ఆ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌తో అక్కడికక్కడే పడిపోయింది. అదే సమయంలో వారి ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి షమీన కింద పడి ఉండటాన్ని గమనించి ఇంట్లో ఉన్న ఆమె భర్త శ్రీనుకు చెప్పాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షమీన అప్పుడప్పుడు స్పృహతప్పి పడిపోతూ ఉండేది. అలాగే పడిపోయిందనుకున్న శ్రీను తన భార్యను లేపేందుకు యత్నించాడు. దీంతో అతడికి కూడా విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. దీనిని గమనించిన శ్రీను స్నేహితుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆ దంపతులను వెంటనే ఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రాఖీ పౌర్ణమి రోజు భార్య భర్తలిద్దరూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుమార్తె ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై రాజారాం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మధిర, ఆగస్టు 19: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి మధిరలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కనకపుడి వంశీ (22) మధిర పట్టణంలోని స్వర్ణ రెస్టారెంట్ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తూ పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పోలీసులు, ఆర్కే పౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణజ్యోతి అక్కడకు చేరుకొని అతనిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోనకల్లులో వృద్ధుడు..

బోనకల్లు, ఆగస్టు 19: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మాచినేనిపాలెం గ్రామానికి చెందిన నలజాల పుల్లయ్య(69) కంటికి సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వస్తున్నాడు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో చౌరాస్తాపై రోడ్డు దాటుతుండగా వైరా నుంచి జగ్గయ్యపేట వైపు వస్తున్న బొగ్గు లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పుల్లయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఘటనపై ఎస్సై మధుబాబు కేసు నమోదు చేశారు.

ఖమ్మం రూరల్ మండలంలో యువకుడు..

ఖమ్మం రూరల్, ఆగస్టు 19: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల మహేష్ (22) మరో ఇద్దరు స్నేహితులు నాగరాజు, నందిపాటి వినయ్‌తో కలిసి తన బైక్‌పై ఖమ్మం నుంచి ఇంటికి వెళ్తున్నారు. పొన్నెకల్ స్టేజీ దాటిన తరువాత బైక్ అతి వేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మహేశ్ మృతిచెందాడు. మృతుడు తండ్రి కుమ్మరికుంట్ల ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్‌వీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 19: సత్తుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌వీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు, ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను ఆస్పత్రి యాజమాన్యం సత్కరించారు.

రెండు ఇసుక ట్రిప్పర్లు స్వాధీనం

కొణిజర్ల, ఆగస్టు19: ఏపీ నుంచి అక్రమంగా తెలంగాణలో విక్రయించడానికి తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను టాస్క్‌ఫోర్సు సిబ్బంది సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. స్థానిక ఎస్సై జీ సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని నందిగామ నుంచి తెలంగాణలోని కొణిజర్ల మండలం అమ్మపాలెంలో విక్రయించేందుకు బోనకల్లు మీదుగా రెండు టిప్పర్ల ఇసుక వస్తుండగా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు అమ్మపాలెం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఇసుకకు సంబంధించిన కాగితాలను పరిశీలించగా ఎటువంటి అనుమతులు లేదని నిర్ధారణకు వచ్చి సంబంధిత టిప్పర్లపై కేసు నమోదు చేశారు. ఇసుక టిప్పర్లు స్థానిక పోలీస్‌స్టేషన్ తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

పీడీని అభినందించిన డీఈవో

పీడీని అభినందిస్తున్న డీఈవో సోమశేఖరశర్మ

రఘునాథపాలెం, ఆగస్టు 19: న్యూఢిల్లీ రెడ్‌పోర్టులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రఘునాథపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ యం.సునీత, 9వ తరగతి విద్యార్థిని అక్షయను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అభినందించారు. తెలంగాణలో కేవలం ఐదు పాఠశాలలకు అవకాశం రాగా ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం పాఠశాలకు చెందిన పీడీ, విద్యార్థినికి చోటుదక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

'మా ప్లాట్లకు ప్రత్యామ్నాయం చూపాలి'

రఘునాథపాలెం, ఆగస్టు 19 : మండల కేంద్రం రఘునాథపాలెం 218 సర్వే నెంబర్‌లో ఇళ్ల పట్టాలు పొందిన పేదలు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. నాగ్‌పూర్-